కథ

యస్.శ్రీదేవి

# శతాయుష్మాన్ భవతి

భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్‌కి చెందిన ఎనిమిదేళ్ళమ్మాయి తండ్రిని ఇలా అడిగింది- ''నాన్నా! మనకెందుకు ఎప్పుడూ ముసలి ప్రైంమినిష్టర్లూ ప్రెసిడెంట్లూ వుంటారు? చక్కగా అమెరికాలోలాగా బ్రిటన్‌లోలాగా చిన్న వాళ్ళెందుకు రారు?''

తండ్రికేం జవాబు చెప్పాలో తోచలేదు. చాలాసేపు ఆలోచించగా ఒక జవాబు తట్టింది. మనకి స్వాతంత్ర్యం వచ్చిన నాటికి నెహ్రూకి యాభై ఎనిమిదేళ్ళు. అరవై నాలుగులో ఆయన చనిపోయేసరికి డబ్భయ్యైదు. శాస్త్రి ఆయనకి సమవయస్కుడు. ఆ తర్వాత వచ్చిన ఇందిరాగాంధీ పంథొమ్మిది వందల పదిహేడులో పుట్టింది. ఒక్క రాజీవ్‌గాంధీని మినహాయిస్తే అంతా ఒక పరంపరలా సాగింది.

''మనది పెద్దవాళ్ళని గౌరవించే సాంప్రదాయం. అందుకని పార్టీలో సీనియర్లు ఎవరుంటే వాళ్ళని ఆ పదవిలో కూర్చోబెడతారు'' అన్నాడు. తండ్రి చెప్పాడు గాబట్టి నిజమని నమ్మే వయసు. అందుచేత నమ్మింది.

అదే అమ్మాయి మరో నాలుగేళ్ళ తర్వాత మనం రాజీవ్‌గాంధీని ఎందుకు కాపాడుకోలేకపోయాం? యువనేత కదా! అని బాధపడింది.

ఇరవై రెండేళ్ళొచ్చి, పోస్టుగ్రాడ్యుయేషన్ సర్టిఫికెటు చేతికొచ్చాక తన భావాలని తండ్రి దగ్గర స్పష్టంగా ప్రకటించింది. ''మనకి కూడా యువనేతృత్వం వుంటే చాలా బావుంటుంది నాన్నా! ప్రతి పదేళ్ళకీ ఒక కొత్తతరం తయారౌతుందని చెప్తారు. మొదటి సంవత్సరం వున్న ఆలోచనా సరళి పదో సంవత్సరానికి వచ్చేసరికి కాలం చెల్లిపోతుంది. బామ్మ అమ్మలా ఆలోచించలేదు, అమ్మ నాలా ఆలోచించలేదు. మీ ఆలోచనలు వేరు, మా అవసరాలు వేరు. సమాజాన్ని కేవలం వయసువలన వచ్చిన అనుభవం క్వాలిఫికేషన్‌గా మనని రూల్‌చేస్తే ఎలా? వయసు వలన వచ్చిన అనుభవాన్నీ నడివయసులో వుండే శక్తినీ, వర్తమానానికి కావలసిన అవసరాలని ఖచ్చితంగా అంచనావేసి చెప్పగలిగే యువతతో జత కలిపి రూల్‌చేస్తే బావుండదూ? మాకేం కావాలో మీకు తెలీదు. మీరిచ్చేది మాకు అవసరం లేనిది. మాకు అవకాశాలివ్వరు. అవకాశాలని వెతుక్కుంటూ ఎక్కడెక్కడికో వెళ్ళవలసి వచ్చిన పరిస్థితి. ఒక అమెరికాకన్నా, ఒక జపాన్ కన్నా మన దేశం ఎందులో తక్కువ?'' అంది.

తండ్రి ఆశ్చర్యపోయాడు. అలా మాట్లాడవచ్చా? పెద్దవాళ్ల అనుభవం ముందు ఏవి నిలుస్తాయి? పెరిగి పెద్దదైన ఆ అమ్మాయే పావని. ఆ అమ్మాయి తండ్రికి అమ్మంటే ప్రాణం. పెద్దవాళ్ళంటే గౌరవం. ఈ రెండూ చాలా సాధారణంగా కనిపించే అసాధారణమైన విషయాలు. అతన్ని ఆశ్రయించుకున్నవాళ్ళ జీవితాలని ప్రభావితం చేసేవి.

★ ★ ★

కూతురి ఆడబడుచుకి ఏదో పెళ్ళి సంబంధం వుందంటే ఆ వివరాలు తెలుసుకుందుకు స్నేహితుడితో కలిసి బయల్దేరాడు మూర్తి. ముందురోజు రాత్రి ఈ పనిమీదే కూతురు వచ్చింది. అతనిలా చెప్పులు వేసుకున్నాడో లేదో మనవడొచ్చి కాళ్ళకి చుట్టుకుపోయాడు. తననీ తీసుకెళ్ళమని ఒకటే అల్లరి. ఏడాది నిండింది వాడికి.

''పావనీ! వీడిని పక్కకి తీసుకెళ్ళమ్మా!'' లోపలున్న కూతురికి కేకేసి చెప్పాడు. ఆ అమ్మాయి రాలేదుగానీ మూర్తి భార్య అరుంధతి వచ్చింది.

''అది పడుకుంది. వీడసలు దాన్ని నిద్రపోనిస్తాడూ? పగలంతా ఆఫీసు..రాత్రంతా వీడి అల్లరి'' మురిపెంగా అంటూ పిల్లవాడిని తియ్యబోతే వాడు అమ్మమ్మకి నో చెప్పేసాడు. చెప్పులేసుకున్న తాతయ్యని వదిలిపెట్టలేదు. ఎన్నో మాయమాటలు చెప్తేగానీ అతని దగ్గర్నుంచీ ఆమె దగ్గరకి వెళ్ళలేదు. అరుధంతి వాడికి వూసులు చెప్తూ పెరట్లోకి తీసుకెళ్ళిపోయింది.

స్నేహితులిద్దరూ మాట్లాడుకుంటూ పోర్టికోలోకి వచ్చారు. మూర్తి కారు తియ్యబోతుంటే అతని తల్లి ఎదురొచ్చింది. దాదాపు ఎనభయ్యేళ్ళుంటాయి ఆవిడకి. రాజారావూ పరిచయమే.

''బైటికెళ్తున్నారల్లే వుంది. కార్లోనేగా? పొద్దుటి నుంచీ ఆయాసంగా వుందిరా! ఒక్కమాటు డ్డాక్టరుదగ్గరికి తీసుకెళ్దూ'' అంది.

''నేను ముఖ్యమైన పనిమీద వెళ్తున్నానమ్మా! అరుంధతి తీసుకెళ్తుందిలే'' అన్నాడు మూర్తి.

''పొద్దుటి నుంచీ దానికి మనవడితోనే సరిపోతోంది'' ఆవిడ గొణుక్కుంటూ వెళ్ళిందిగానీ అతన్లో తప్పుచేసిన భావన. అలాగే కారు స్టార్ట్ చేసాడు.

''నువ్వు శకునాలవీ పాటించవా? కొంచమైనా పాటిస్తే మంచిది'' అన్నాడు రాజారావు. మూర్తి మాట్లాడలేదు.

''చదువుకున్న వాళ్ళం, ఇంకా ఈ నమ్మకాలేమిటని నువ్వు కొట్టిపారెయచ్చు. కానీ ప్రతి సంఘటనకీ మన మనసుమీద ప్రభావం వుంటుందనైతే నమ్ముతావుకదా?'' అన్నాడు తనే మళ్ళీ. మూర్తి మౌనంగా తలూపాడు.

''నువ్వో శుభకార్యం మీద వెళ్తున్నావు. కొత్తగా వితంతువైన అమ్మాయి నీ ఆత్మీయురాలు ఎదురొచ్చిందనుకో, నీ మనసు వికలమవదూ? ఆమె కళ్ళలోని నైరాశ్యం నిన్ను వెంటాడదూ?..అలాగే ఇల్లు కొనాలనుకుని వెళ్తున్నావు, శిథిలాలయంలాంటి మరో ఆత్మీయురాలు ఎదురొచ్చి, తన కష్టాలేవో నీతో చెప్పుకుందనుకో, నీకు వైరాగ్యం రాదూ? అలాంటి మానసిక స్థితిలో నువ్వు వ్యవహారాలేం చెయ్యగలవు? అందుకే...నేనెప్పుడూ పనిమీద వెళ్ళేప్పుడు నా భార్యతో రెండు నిముషాలు మాట్లాడి నేరుగా వెళ్ళిపోతాను. తను చాలా ఛీర్‌పుల్‌గా వుంటుంది''

రాజారావు విశ్లేషణ మూర్తికి నచ్చింది. నిజమే. తనకి శకునాలూ, తిథి వార నక్షత్రాల్లాంటి పట్టింపులు పెద్దగా లేవు.

''ఛీరప్ బాయ్, ఛీరప్. ఎన్నోసార్లు నీతో ఈ విషయం చెప్పాలనుకున్నాను. నువ్వేమనుకుంటావోనని వూరుకున్నాను'' అంటూ టాపిక్ మార్చాడు రాజారావు.

★ ★ ★

కొడుకు కారు కదిలాక ఇంట్లోకి వచ్చింది సీతమ్మ. హాల్లో కూర్చుని మనవడితో వూసులాడుతోంది అరుంధతి.

''అబ్బాయి ఎక్కడికో వెళ్ళాడు. నిన్ను తీసుకెళ్ళమన్నాడు డ్డాక్టరు దగ్గరకి'' అంది.


అరుంధతి చురుగ్గా చూసింది. ''ఇప్పుడేమైంది మీకు?'' అడిగింది.

''పొద్దుటి నుంచీ ఆయాసంగా వుంది''

''పావని రేపు పొద్దుట వెళ్ళిపోతుంది. దానికే వైనా చేసివ్వాలి. ఈవేళకాదు రేపు వెళ్దాం..డ్యాక్టరు దగ్గరకి''

''ఎంత? పది నిముషాల్లో వెళ్ళి పోతాం'' బతిమాలింది సీతమ్మ.

''వెళ్ళడానికి పది నిముషాలే. కానీ ఆయన్ని కలవటానికి గంటల తరబడి ఎదురుచూడాలి. ఈవేళ నా వల్ల కాదు...ఐనా ఆయాసం ఎందుకొచ్చింది? వద్దంటుంటే నిన్న ఆ నువ్వుల పచ్చడి ఎందుకు వేసుకున్నారు? మీకు నువ్వులు పడవుకదా? ఇప్పుడేమో డ్యాక్టరు దగ్గరకి పరిగెత్తమంటున్నారు...ఇంతకుముందు తెచ్చిన మందులు వేసుకోండి. అదే తగ్గుతుంది'' అనేసి అక్కడినుంచీ వెళ్ళిపోయింది అరుంధతి.



ఇంట్లో కోడలిదే రాజ్యం. తన మాట ఎవరికి పట్టింపు? మొదట్లో ఇలాంటివి జరిగితే కొడుకు ఆమెని కోప్పడేవాడు. రాను రాను అతనూ మారిపోయాడు!

మూర్తి బైటి నుంచీ రాగానే చెప్పింది డ్యాక్టరు దగ్గరికి తీసుకెళ్లలేదని. అతనికి చిరాకూ, కోపం రెండూ వచ్చాయి.

''రేపు తీసుకెళ్తానని చెప్పాగా? ఎందుకు గొడవ? ఇంతకుముందు ఎలర్జీకి ఇచ్చిన టేబ్లెట్లు వేసుకుంటే తగ్గుతుందని చెప్పానా? బైటినుంచీ వచ్చిన మనిషిని విసిగిస్తారెందుకు?'' అతను అడక్కముందే అంది అరుంధతి.

''ఓమాటు తీసుకెళ్తే నీ సొమ్మేం పోయేది? పెద్దదాన్ని బాధపెడ్తావ్?'' కోపంగా అడిగాడు మూర్తి.

''ఔను. ఆవిడకి నడుం వంగి కర్రపోటేసుకుని నడుస్తోంది గాబట్టి మేమందరం కూడా కర్రలు పట్టుకుని నడుస్తాం. ఆవిడకి పళ్ళూడాయి గాబట్టి మేం పళ్ళు రాలగొట్టుకుంటాం. ఆవిడకి ఎలర్జీ, షుగరూ, బీపీ వున్నాయి గాబట్టి మేం అన్నీ తినడం మానేసి నోళ్ళు కట్టుకుంటాం. ఇప్పుడంత అర్జెంటేమొచ్చిందని డ్యాక్టరు దగ్గరకి పరిగెత్తాలి? ఆవిడ ఏమేం తిందో అడగండి. పావనికిష్టమని కాస్తంత నువ్వుల పచ్చడి చేసాను. వదలకుండా తింది. బాబిగాడికి పెట్టచ్చని పరమాన్నం చేసాను. గ్లాసునిండా పోసుకుని దాచుకుదాచుకు తాగింది'' అరుంధతి గట్టిగానే అంది.

మూర్తికి ఏం మాట్లాడాలో తోచలేదు.

ఇంతలో పావని వచ్చిందక్కడికి. నాయనమ్మతో ఆమెకి అలవాటే. అమ్మ విసుక్కోవటమే కొంచెం కొత్త. నిజమే! అమ్మ మాత్రం ఎంతకాలం సర్దుకుపోతుంది? తల్లిపట్ల జాలి కలిగింది. బామ్మ పెద్దదౌతోందని ఆవిడపట్లా జాలి పుట్టింది.

''నువ్వెళ్ళిన పని ఏమైంది నాన్నా?'' అడిగింది. అది ముఖ్యం.

మూర్తికి ఇన్సల్టనిపించింది. రాగానే ముందు ఆ విషయాన్ని కూతురికి చెప్పాలనుకున్నాడు. కానీ మరోలా జరిగింది. ''పెళ్ళి చూపులకి వస్తామన్నారు. వచ్చే ఆదివారం నేను వెంటబెట్టుకుని వస్తాను. మీరు ఆ ఏర్పాట్లలో వుండండి'' అన్నాడు. పావని ముఖం వికసించింది.

''థేంక్స్ నాన్నా!'' అంది.

''నీ సుపుత్రుడేడి?'' అడిగాడు మూర్తి ఆరాటంగా.

''నిద్ర తీస్తున్నాడు. ఇంకో గంటకో అరగంటకో లేస్తాడు. రాత్రంతా వుంటుంది మనకి'' పావని నవ్వింది.

''భోజనాలకి రండి. వడ్డించాను'' పిలిచింది అరుంధతి.

''ఇంకా ఎవరూ తినలేదా?'' అడిగాడు మూర్తి.

''నువ్వొస్తే కబుర్లు చెప్పుకుంటూ తిందామని ఆగిపోయాం. మళ్ళీ రేపు పొద్దున్నే నేను వెళ్ళి

పోవాలి'' అంది పావని.

''ఇంకో రెండు రోజులు వుండేలా రాకపోయా వమ్మా?'' అభిమానంగా అడిగాడు.

''లీవుల్లేవు. వీడికి జలుబు చేసినా జ్వరం వచ్చినా భయపడి పెట్టించేస్తారు తను'' పావని భర్త గురించి చెప్పింది. అల్లుడి వుద్యోగాన్ని గురించి మూర్తి కొన్ని ప్రశ్నలడిగాడు. అరుంధతీ మాటకలిపింది. అక్కడ తనకి ప్రాధాన్యత లేదనిపించింది సీతమ్మకి. అంతేగానీ వయసులో వున్నప్పుడు తన కూతుళ్ళు కూడా వచ్చీరావటంతోటే తన వళ్ళో వాలిపోయేవారన్న విషయం గుర్తు రాలేదు.

ఆ రాత్రంతా మూర్తి ముభావంగానే వున్నాడు. భార్యతో సరిగా మాట్లాడలేదు. ఇదివరకూ కూడా ఇలాంటి గొడవలు చాలాసార్లు వచ్చాయి. ఆమెదే తప్పున్నట్టు సర్దుకుపోయేది తప్ప ఎదురుచెప్పేది కాదు. ఈమధ్యే విసుగూ, చికాకూ ప్రదర్శిస్తోంది. ఢిల్లీలో వుండే కొడుకు దగ్గిరకి కొద్దిరోజులు వెళ్ళి రావాలనేది ఆమె కోరిక. అతడికీ ఒక పిల్లవాడు. పావని కొడుక్కన్నా నెల చిన్న. వాడిని చూడాలని తపించిపోతుందామె.

పెద్దది, అమ్మని వదిలేసి ఎలాగని మూర్తి అంటాడు. ఇద్దరూ చాలా సార్లు ఆ విషయమై గొడవపడ్డారు. ఇల్లన్నాక పెద్దవాళ్ళు లేకుండా వుంటారా? వాళ్ళ మంచి చెడ్డలు చూసుకోవద్దా? ఈ వయసులో ఆవిణ్ని జాగ్రత్తగా చూసుకోవటం మన బాధ్యత.. అని కోప్పడ్డాడు.

★ ★ ★

మరుసటిరోజు వుదయాన్నే పావని వెళ్ళిపోయింది. ఇల్లంతా చిన్నబోయినట్టనిపించింది అరుంధతికి. ఆడపిల్లలు ఎంతలో పరాయివాళ్ళై పోతారు! నిన్నటిదాకా ఈ ఇంట్లోని పిల్ల...తమ పిల్ల..ఇప్పుడు తనిల్లనీ, తన వాళ్ళనీ ఆరాటంగా వెళ్లిపోతోంది! కళ్ళలో నీళ్ళు నిలిచాయి. ఇంట్లో ఇంక మిగిలేది అత్తగారూ, తనూ. ఆవిడలా దేనికో ఒకదానికి గొణుగుతూ విసిగిస్తూ వుంటుంది.

''ముసలివాళ్లు పసిపిల్లల్తో సమానం. వాళ్ళని అపురూపంగా చూసుకోవాలి'' అంటాడు మూర్తి.

''నాలుగు లక్కపిడతలు కొనుక్కొచ్చి ముందేసి ఆడిస్తూ కూర్చోండైతే'' అంది ఒకసారి వళ్ళు మండి.

అమ్మంటే అతనికి ప్రేమ. కాదనదు తను. అమ్మంటే ఎవరికి మాత్రం వుండదు? కానీ వాళ్ళే లోకంగా ఎంతకని బతకడం? విసుగ్గా వుంటుంది. అన్నిటికీ ఆధారపడి వుండేవాళ్లని ఎంతకాలం ఎవరేనా భరించగలరు? ప్రతీదీ తనే చేసిపెట్టాలని ఆశిస్తారు తల్లీకొడుకులు. చిన్న పని కూడా ఆవిడ్ని చెయ్యనివ్వడు. ఆవిడా చెయ్యదు.

ఇరవై నాలుగ్గంటలూ తన కొంగు పట్టుకుని తిరుగుతుంది. అన్నిట్లో తల దూరుస్తుంది. తను టీవీ చూస్తే ఆవిడా చూస్తుంది. తను పడుకుంటే ఆవిడా పడుకుంటుంది. పిల్లలు రెండురోజులు వుండాలని వస్తే మాత్రం ఇష్టపడదు. వాళ్ళొచ్చిన రెండురోజులూ ఆవిడకి సరిగ్గా జరగదని మూర్తీ అంతే. అది చెడ్డతనం కాకపోవచ్చు. పెద్దతనం చేత కావచ్చు. కానీ తనకి బాధనిపిస్తుంది.

పిల్లలిద్దరి దగ్గరికీ నాలుగు రోజులు వెళ్ళి వుండాలనిపిస్తుంది. ముఖ్యంగా కొడుకు దగ్గరికి. పెంచి పెద్దచెయ్యటంతో తెగిపోయే అనుబంధాలు కావుగా, ఇవి? తన ఫీలింగ్స్‌ని అతనసలు పట్టించుకోడు. నువ్వెళ్తే అమ్మకిక్కడ జరగదనేస్తాడు.

పిల్లవాడిని క్రెష్‌లో వదిలిపెట్టి కొడుకూ కోడలూ వుద్యోగాలకి వెళ్ళిపోతారు. లేత కూన..అమ్మకి దూరంగా..ఒక వ్యాపార సంస్థలో..ఇప్పట్నుంచీ జీవనపోరాటం చేస్తూ, తలుచుకుంటేనే గుండె కదిలిపోతుంది. వాడిని చూసుకోవటానికి క్రెష్‌లుంటే ఈవిణ్ని చూసుకోవటానికి ఎన్ని వృద్ధాశ్రమాలు లేవు? ఆ మాట తను అనలేదు. అంత ధైర్యం లేదు.

''ఈరోజైనా డాక్టరుకి అమ్మని చూపించు'' అన్నాడు మూర్తి.

అరుంధతి అలాగే తీసుకెళ్ళింది. పోను పదినిముషాలు. రాను పది నిముషాలు. డాక్టరు దగ్గర మాత్రం గంటన్నర. ఆయన చూసింది రెండే నిముషాలు. పడని పదార్థాలు తిన్నందుకు కోప్పడి మళ్ళీ మందులు రాసిచ్చాడు.

సాయంత్రం టౌనుహాల్లో పౌర సన్మానం జరుగుతుంటే వెళ్లాడు మూర్తి. నూట ఎనిమిదేళ్ళున్న ముసలామెకి సన్మానం చేస్తున్నారు. ముసలి వగ్గు. జీవపదార్థంలా వుంది తప్పిస్తే కదలిక లేదు. గర్వంగా నవ్వుతోంది. నిర్వాహకులు వీల్ ఛెయిర్లో కూర్చోబెట్టి తీసుకొచ్చారు. రాజారావు కూడా వచ్చాడు దానికి. ఇద్దరూ అక్కడ కలుసుకున్నారు.

''ఆవిడకి కాదు, ఆవిడనింత కాలంగా చూసుకుంటున్న వాళ్ళకి చెయ్యాలి సన్మానం'' అన్నాడు రాజారావు.

అతని మాటలు ఎప్పుడూ వింతగానే అనిపిస్తాయి మూర్తికి. ఒకొక్కసారి వెంటాడుతుంటాయి కూడా. తామిద్దరికీ పరిచయమైన సందర్భం కూడా చాలా తమాషా

## దటీజ్ విద్యాబాలన్!

**చూడ్డానికి విద్యాబాలన్ ఎంతో అమాయకంగా కనిపిస్తుంది గానీ గడుసుపిల్లే అంటున్నారు తాజాగా ఆమెని 'గురు' సినిమాలో చూసిన వాళ్లంతా. 'ధూమ్-2'లో హృతిక్‌కి ముద్దిచ్చి హాట్ న్యూస్‌ని ఐశ్వర్య సృష్టిస్తే, 'గురు'లో మాధవన్‌కి విద్యాబాలన్ ముద్దిచ్చి అంతా ముక్కున వేలేసుకునేట్టు చేసింది. ఇదేంటి అని అడిగామనుకోండి-సినిమాలో ఆ సీన్‌కి అలా కావాలి అన్నప్పుడు ఏ ప్రొఫెషనల్ స్టార్ అయినా అలానే చేస్తారుగా లాంటి 'కుంటి' సాకులు ఇప్పుడు చెప్తారు లెండి. అది వేరే విషయం!**



అయినది.

కుటుంబంతో కలిసి తిరుపతి వెళ్ళాడు తను. పిల్లలిద్దరూ బాగా చిన్నవాళ్ళు. పావనే బాగా చిన్నది. కొడుకింకా చిన్నవాడు. ఎత్తుకునేంత చిన్న. ఒకచేత్తో వాడినెత్తుకుని మరో చేత్తో సూట్‌కేసు నెట్టుకుంటూ అరుంధతి నడుస్తోంది. వాడేమో చేతిలో ఇమడకుండా జారిపోతున్నాడు. పావని కాళ్ళు నెప్పులు, ఎత్తుకోమని ఏడుస్తోంది. అరుంధతి విసుగుపుట్టి వీపుమీద ఒక్కటి వేసింది. అవేవీ తను పట్టించుకోవటం లేదు.

తల్లికి చలి వెయ్యకుండా శాలువా కప్పి జాగ్రత్తగా నడిపించుకొస్తున్నాడు తను. ఏదో థ్రిల్. ఎన్నో ఏళ్ళనుంచీ తిరుపతి చూడాలనుకుంటోంది ఆవిడ. తండ్రి వున్నప్పుడు సాధ్యపడనిది తన టైంలో సాధ్యపడింది. తల్లి వుద్విగ్నపడుతుంటే తనూ అందులో పాలుపంచుకుంటున్నాడు.

''ఆవిడ్ని నడవనిచ్చి పాపని మీరు ఎత్తుకోవచ్చు కదా? సిస్టర్ ఒక్కరూ ఇద్దరు పిల్లల్నీ లగేజినీ ఎలా మేనేజి చేస్తారు?'' వెనకనుంచీ ఎవరిదో గొంతు కోప్పడుతున్నట్టు. కమాండ్ చేస్తున్నట్టు.

అప్పటి ఆ పరిచయం తిరుగుప్రయాణం కలిసి చెయ్యటంతో బలపడింది. ఒకే వూరివాళ్ళవటంతో స్థిరపడింది. అప్పటికీ ఇప్పటికీ అదే గొంతు. అదే కమాండ్..రాజారావుది. అన్ని విషయాల్లోనూ తలదూర్చడు గానీ దూర్చిన కొద్ది సందర్భాలలో మాత్రం వీపుమీద ఛెళ్ళుమని చరిచినట్టు అనేస్తాడు. తెలీకుండానే రాజారావు ఇప్పుడన్న మాటలు మూర్తి మనసులో నాటుకుపోయాయి.

ఇంటికొచ్చేసరికి తల్లి చాలా సంతోషంగా చెప్పింది, ''డాక్టరు దగ్గరకెళ్లాం. ఆరు రకాల మందులు రాసిచ్చాడు. వాటితో తగ్గిపోతుందట''

ఏం తగ్గిపోతుందో అతనికి అర్థం కాలేదు. భార్యకోసం చూసాడు. ఆమె పడుకుని వుందని అర్థమైంది. ఆమె ఇదివరకల్లా వుండట్లేదు. ఈ ఉదాశీనత ఎందుకో అర్థమవట్లేదు. అతని అలికిడి విని ఆమే లేచి ఇవతలికొచ్చింది. ఏడ్చినట్టు ముఖం ఎర్రగా వుబ్బి వుంది.

''మధ్యాహ్నం ఢిల్లీ నుంచి వాడు ఫోన్ చేసాడు. కొడుక్కి జ్వరమట. అప్పట్నుంచీ ఇదిలా ఏడుపు. చంటిపిల్లలున్నాక ఏమీ రాకుండా వుంటాయా? దానికే అక్కడినుంచీ వాడు ఫోన్ చెయ్యటం. ఇదిక్కడ కంగారుపడిపోవటం. వాళ్ళ పిల్లాడిని వాళ్ళు చూసుకోలేరా?'' అంది.

అరుంధతి ఏమీ మాట్లాడలేదు. మనసులో తీవ్రమైన బాధ సుళ్ళు తిరుగుతోంది.

''ఆ అమ్మాయి కొంతకాలం వుద్యోగం మాట మర్చిపోయి ఇంట్లో వుండాలసలు. పిల్లలు పెద్దవాళ్ళయాక చెయ్యొచ్చు'' మూర్తి తీర్మానం చేసాడు.


''అంత చదువుకున్న అమ్మాయిని చెయ్యకుండా వుండాల్సింది. ఏ బియ్యేనో చదివినదైతే ఈ సమస్యలు వుండేవి కాదు'' చురుగ్గా అంది అరుంధతి ఇంక వూరుకోలేక. మూర్తి కోపంగా చూసాడు.

కొడుకు ఎంటెక్. అతనితో సమానంగా చదివిన అమ్మాయి కావాలని మూర్తే ఎక్కువ హంగామా చేసాడు. అంత చదివిన పిల్ల ఇంట్లో కూర్చోమంటే ఎందుకు కూర్చుంటుంది? అందులోనూ ఐటీ రంగంలోంచీ ఒకసారి పక్కకి తప్పుకుంటే మళ్ళీ దూరటం ఎంత కష్టమో ఇంట్లో వున్న తనకే తెలుసు, అతనికి తెలీదా? పావని కొడుకుని ఆ అమ్మాయి అత్తగారు చూస్తుంది. తనకీ అలాంటి బాధ్యత లేదా? అందరూ తలో చెయ్యీ వేస్తేనే కదా, సంసారాలు నడిచేది? ఒకప్పటి అవసరం డబ్బు. ఇప్పటి అవసరం కన్సర్న్.

భోజనాలు చెయ్యటంతో ఈ రోజుకి దినచర్యలోని ఆఖరి అంకం పూర్తైంది. మర్నాడు వుదయం పెరట్లోంచీ మాటలు వినిపిస్తుంటే మెలకువ వచ్చింది మూర్తికి. ఆ టైంకి సాధారణంగా లేవడు తను. ఎందుకో మెలకువ వచ్చింది.

## మెగాస్టార్ సరసన అశిన్

**తమ్ముడు పవన్ కల్యాణ్‌తో 'అన్నవరం'లో నటించిన అశిన్ ఇప్పుడు అన్న చిరంజీవికి జోడీగా ఎన్నికయ్యే అవకాశాలు బాగా వున్నాయనేది టాలీవుడ్ హాట్ న్యూస్. 'శంకర్‌దాదా జిందాబాద్' సినిమాలో నటించాల్సిన విద్యాబాలన్ ఇప్పుడప్పుడే తను దక్షిణాదికి రావడానికి ఇష్టంలేదని చెప్పడంతో ఈ సినిమాలో నాయికగా అశిన్‌ని పరిశీలిస్తున్నారు నిర్మాతలు. ఒకవేళ అశిన్‌కి కూడా కుదరకపోతే నయనతారని అప్రోచ్ కావాలనుకుంటున్నారట. కానీ 'శంకర్‌దాదా జిందాబాద్' సినిమాలో తొంభై శాతం వరకూ నాయికగా అశిన్‌నే నటించవచ్చని ఘంటాపథంగా చెబుతున్నారు సినీజనాలు.**



''అలా వున్నారేంటి అమ్మగారూ?'' అనడుగుతోంది పనామె.

''చిన్నబాబుకి జ్వరంగా వుందటనే. రాత్రంతా వాడే కళ్ళముందు కదిలాడు''

''పావనమ్మ కొడుక్కా?''

''కాదు సుధీర్‌బాబు కొడుక్కి''

''ఢిల్లీలో కదమ్మా, ఆ బాబుందేది? ఒకమారు వెళ్ళి రాకపోయా రామ్మా?''

''ఏం వెళ్ళిరావటం? అయ్యగారు-వెళ్ళనిస్తారా? పెద్దమ్మకి జరగదని పంపరు. అక్కడ పిల్లాడ్నేమో చూసేవాళ్ళు లేక క్రెష్‌లో పడేసారు, ఇక్కడీ ముసలామె మాత్రం కూర్చుని అన్నీ చేయించుకుంటోంది. వెళ్ళనిస్తే కాస్త అలవాటుపడే దాకా వుండి వాడిని తెచ్చుకుంటే బావుణ్ణని వుంది. పడనివ్వటం లేదు.''

''ఎంతకాలం బతుకుతారమ్మా, ఈ ముసలాళ్ళు? గోసపుచ్చుకుంటు


న్నారు. మా అత్తా అంతే. మంచాన్నపడి ఇప్పటికి నాలుగేళ్ళు. అన్నీ చేయించుకుంటుంది. నేను పని కొస్తే నా కూతురు ఏడేళ్ళది దానిచేత చేయించు కుంటుంది. చావంటే భయం''

''అలా ఎందుకనుకోవాలి లేవే? పాపం మాటలు. ఎవరి బతుకు వాళ్ళు బతికితే ఎవరెంత కాలం బతికినా మరొకరికి ఆక్షేపణ వుండదు. కూర్చుని చేయించుకోవటానికి మనుషులు కావాల నుకున్నప్పుడే వస్తాయి గొడవలు'' అరుంధతి లోప లికి వచ్చేసినట్టుంది, ఇంక మాటలు వినిపించలేదు. మూర్తికి ఇంకా నిద్ర పట్టలేదు. లేచి ఇవతలికొ చ్చాడు.

భార్య అభిప్రాయం స్పష్టంగా అర్థమైంది.

## డెబ్భయ్ ఏళ్ల అందగాడు!

**ఎవరైనా మగాడు కాస్త ముస్తాబై అందంగా కనిపించాడనుకోండి- 'ఏంట్రోయ్ శోభన్‌బాబులా తయారయ్యావు?' అంటారు చాలామంది. గ్లామరస్ హీరోగా నిన్నమొన్నటి వరకూ తనదైన ఇమేజ్‌ని సొంతం చేసుకున్న శోభన్ బాబు దాదాపు పదేళ్ల క్రితం సినిమాలకు గుడ్‌బై చెప్పేసి హాయిగా చెన్నయ్‌లో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ జనవరి 14న 70వ ఏట ప్రవేశించిన ఆయన తన కొడుకుని మాత్రం సినిమాలకు దూరంగా వుంచి బిజినెస్‌లోనే నిలబెట్టారు. కొడుకు నిర్వహిస్తున్న బిజినెస్ ద్వారా దాదాపు 60 కుటుంబాల వాళ్లు హాయిగా జీవనం సాగించగలుగుతున్నారని ఎంతో ఆనందంగా చెబుతారాయన. ఇదిలా వుంటే- ఓ ప్రముఖ సంస్థ నిర్మించే చిత్రంలో నటించడానికి శోభన్ బాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు టాలీవుడ్ ఫ్లాష్ న్యూస్.**



ముందురోజు పౌరసన్మానసభలో రాజారావన్న మాటలు గుర్తొచ్చాయి. ఆ వృద్ధురాలిని చూస్తున్నవాళ్ళెవరో?

సభని నిర్వహించినవాళ్ళలో ఒకతను తెలుసు. అతనికి ఫోన్‌చేసి అడ్రసు తెలుసుకున్నాడు. డ్రెస్ చేసుకుంటుంటే ఫోన్ మోగింది. ఎత్తాడు. కొడుకు. ''ఎలా వుందిరా వాడికి?'' అడిగాడు.

''ఇంకా టెంపరేచరుంది! అమ్మ కొద్దిరోజులు వస్తే బావుంటుంది. మాకు చాలా సపోర్టుగా వుంటుంది. సత్య కంగారుపడిపోతోంది. తన పేరెంట్సు స్టేట్స్‌లో వున్నారు ప్రస్తుతం. పెద్దవాళ్ళుంటే మాకు ధైర్యం'' అన్నాడు.

''తనకెలా కుదుర్తుందిరా? సెలవు పెట్టుకుని వాడిని తీసుకుని ఇక్కడికే వచ్చెయ్యండి''

సుధీర్‌కి కోపం వచ్చింది. ''ఔను అనిడెక్కడికీ రాదు, మీరు పంపరు. బాబ్నిని పట్టుకుని వుండాలి. ఇంకెవరేమైపోయినా మీకక్కర్లేదు. సెలవులు పెట్టుకునే వీలుంటే అక్కడిదాకా ఎందుకు? ఇక్కడే వుండి మా పిల్లాడ్ని మేమే చూసుకోగలం. మా తిప్పలేవో మేం పడతాం. మీ సలహాలు అవసరం లేదులెండి'' ఫోన్ పెట్టేసాడతను.

తనన్నదాంట్లో తప్పేముందో అర్థమవలేదు మూర్తికి. ఆలోచించే పని పెట్టుకోకుండా తన పనిమీద బైటపడ్డాడు. ముసలామె ఇల్లు తేలిగ్గానే దొరికింది. నూటా ఎనిమిదేళ్ళ ముసలామెని చూసుకుంటున్నది ఎనభయ్యేళ్ళ ఆవిడ కూతురు. మలమూత్రాలు ఎత్తిపొయ్యటం దగ్గర్నుంచీ చేస్తున్నదట.

''నాకు ఇద్దరు అన్నయ్యలు, ఒక అక్కయ్య. వాళ్ళు ముగ్గురూ చనిపోయాక ముప్పయ్యేళ్ళ క్రితం ఈవిడ నా దగ్గరకొచ్చింది. అప్పట్నుంచీ ఈవిడ చుట్టే నా జీవితం. నాలోని జీవరసం మొత్తం పీల్చుకుని తను బతికింది. ఇంత బతికినా ఈవిడకి విరక్తి రాలేదు. నాకేనా చచ్చిపోవాలనిపిస్తుంది గానీ ఈవిడకి అలాంటి కోరికేలేదు. జీవితేచ్ఛే ఆవిడని బతికిస్తోంది. చావుతోటే నాకు విముక్తి. నాకూ నలుగురు పిల్లలు. వాళ్ళు రమ్మంటారు. వాళ్ళ దగ్గరకి వెళ్ళి చివరిరోజులు విశ్రాంతిగా గడపాలని వుంటుంది. ఈమెని వదిలిపెట్టి ఎలా వెళ్తాను? వాళ్ళేనా నన్నొక్కదాన్నే తీసుకెళ్తారుగానీ ఈమెని రమ్మనరు. ఇద్దరికీ చెయ్యలేరు. నేను తల్లిని కాబట్టి వాళ్ళకా బాధ్యత'' అంది నిర్వాకారంగా. ''ఓల్డేజిహోంలో వెయ్యాలని చూసాను. ఇంత పెద్దవాళ్ళని తీసుకోరట. ఎక్కడో ఒకటీ రెండు ఆశ్రమాలు ముందుకి వచ్చినా అంతంత మేం ఇవ్వలేక వూరుకున్నాను. నా ఖర్చులకి సరిపోనూ మా ఆయన పెన్షనొస్తుంది. అందులోనే ఇద్దరం సర్దుకుని బతుకుతున్నాం. పిల్లలేదో పంపించారు కొంత కాలం. నాకూ ఈవిడకీ వైద్యాలకి సరిపోయాయి. వాళ్ళూ పెద్దవాళ్ళయారు. కోడళ్ళూ అల్లుళ్ళూ వచ్చారు. ఇంకా ఏం పంపిస్తారు? అందరికీ ఈ విషయంలో బైటికనలేని అసంతృప్తి.''

మూర్తి ఆశ్చర్యంగా విన్నాడు.

''అయ్యా! ఈ బాధ్యత అలాంటిది. మన పిల్లల్ని మనం పెంచుకోవటంలో ఆనందం వుంటుంది. అది ప్రాకృతిక బాధ్యత. పెద్దవాళ్ళకి చెయ్యటం మన విద్యుక్తధర్మం. కొద్దోగొప్పో వాళ్ళ డబ్బు వాళ్లకుండాలి. వాళ్ళ ఇల్లూవాకిలీ వాళ్ళకుండాలి. వాళ్ల వ్యాపకాలు వాళ్ళకుండాలి. చివరిరోజుల్లో నిస్సహాయస్థితి వస్తే చూసుకుంటాం. అంతేగానీ వాళ్లే మన జీవితం కారాదు. ఏళ్ళు తరబడి వాళ్ళని గాడిద బరువులా వీపుమీద మొయ్యలేం. వాళ్లకి చెయ్యటం, వాళ్లని చూసుకోవటం అనేవి మన జీవనశైలిని మార్చకూడదు. నిన్నటి సభలో కూడా చాలా చెప్పారు. అవి విని ఆవిడ సంతోషపడుతోంది. ఇంకో సన్మానం ఎప్పుడు జరుగుతుందా అని ఎదురుచూస్తోంది'' అంది.

తన ఆలోచనలకి విరుద్ధంగా అందరూ మాట్లాడుతుండటం ఆశ్చర్యాన్ని కలిగించింది మూర్తికి. పెద్దవాళ్ళు బతుకుతుండటం ఇంత బాధాకరంగా వుంటుందా, అందరికీ? వాళ్ళు చేసుకోలేరు కాబట్టి మరొకరు చెయ్యాలని ఆశిస్తారు. అది తప్పా? ఎంతకాలమేమిటి? ఎన్నాళ్ళేనా చెయ్యాలి. ఒకళ్ళ ఆయుష్షుని మనం లెక్కలు కడతామా? ఇది మానవ సమాజం. జంతువులుండే అడవి కాదు. చాలా బాధనిపించింది.

ఇంటికొచ్చాడు.

''చూడండి. వాళ్ళు ఒక్కలా కంగారు పడుతున్నారు. వాళ్ళ అవసరాలూ, ఆపదలూ మనం కాక ఇంకెవరు చూస్తారు?

అలా ఇంకెవరేనా చూస్తూ వుంటే మనకీ వాళ్ళకీ ఇంకేం అనుబంధం మిగిలుంటుంది? నన్ను వెళ్ళని వ్వండి. వాడిని కొంచెం అలవాటు చేసుకుని తీసు కొచ్చేస్తాను. వాళ్లూ పంపిస్తామన్నారు. ఇందరు పెద్ద వాళ్ళుం వుండి పసివాడిని క్రెష్‌లో వుంచడం ధర్మమా? ఆవిడ్ని మీరు చూసుకోండి. పనామెని మీరు ఆఫీసుకి వెళ్లిన టైంలో వచ్చి వుండమనండి'' అంది అరుంధతి నవ్వుచెప్తున్నట్టు.

మూర్తి విసురుగా లేచి వెళ్ళాడు. ఏజెంటుని కాంటాక్ట్ చేస్తే ఇమీడియెట్ ఫ్లైట్‌కి టిక్కెట్టున్నా యన్నాడు. వెళ్ళి తీసుకొచ్చి ఆమె ఒళ్లోకి విసిరి ''నీకు తోచినట్టు ఏడు'' అన్నాడు.

ఆమె గాయపడింది. అసహ్యం కలిగింది భర్త పట్ల. కొద్దిరోజులకే ఏమైపోతుంది పెద్దామెకి? అంత పోయే ప్రాణం తను పట్టుకుంటే మాత్రం ఆగుతుందా?

బేగులో రెండు జతల బట్టలు పెట్టుకుని ఒక్కర్తే ఏరోడ్రోంకి బయల్దేరింది. ఏమనుకున్నాడో ఏమో, మూర్తి ఆమెని ఆపి తను తీసుకెళ్ళి ఎక్కిం చాడు. ఇంటికి తిరిగొచ్చేసరికి అనంతమైన శూన్యంలా అనిపించింది. నిన్న వెళ్ళిన పావని కొడుకు గుర్తొచ్చాడు తా...త్తా అంటూ వాడు తన మీదకి ఎగబాకడం గుర్తొచ్చింది. వాడి సుతిమెత్తటి స్పర్శా, మెరిసే కళ్ళూ, లేతబుగ్గలూ, అన్నీ పదేపదే గుర్తొచ్చాయి.

సుధీర్, కొడుకు..వాడినీమధ్య చూడలేదు. వాడూ అలాగే అల్లరి చేస్తు న్నాడేమో! తనూ వెళ్ళివుంటే బావుం డేది. కానీ అమ్మ? అతని మనసు ఆ చట్రంలోనే పరిభ్రమిస్తుంది. అతని కోపాలూ ప్రేమలూ అన్నీ ఆ పరిభ్రమ ణానికి అనుకూలంగానే. ''అమ్మ బయ ల్దేరింది. ఇప్పుడే ఫ్లైట్ ఎక్కించాను. వీలై నంత వెంటనే తిరిగి పంపండి. ఇక్కడ ఆమె లేకపోతే కష్టం'' అని ఫోన్లో కొడుక్కి చెప్పాడు.

వారం రోజుల తర్వాత తిరిగొ చ్చింది అరుంధతి, కోడల్నీ, మనవణ్నీ వెంటపెట్టుకుని. ఆశ్చర్యంగానూ, అయిష్టంగానూ చూసాడు మూర్తి. పెద్దామెకి చెయ్యడానికే విసుగుపడు తోంది, ఇప్పుడీ చంటిపిల్లాడికి చెయ్యగ లదా? ఎందుకొచ్చిన బరువు బాధ్య తలు? ఏదైనా తేడా వస్తే వాళ్ళూరుకుం టారా?

అప్రయత్నంగా చేతులు చాపాడు. పిల్లవాడికి కొత్తలేదు. మీదికి వురికాడు.

పావని కొడుకు తెల్లగా తెలుపు. వీడు కొంచె ఛాయ తక్కువ. జ్వరంచేత కాస్త డీలాపడ్డాడు. ఐనా బుల్లివస్తాదులా కాళ్ళు నిగడదన్నాడు. వాడి వంటినిండా తాయ త్తులు, మొలతాడుకి వెండిగొట్టం, మెళ్ళో నల్లటితా డుకి రక్షరేకూ, హనుమంతుడి లాకెట్టూ, లక్క బొమ్మా వున్నాయి. దండకి కూడా ఇంకో వెండి గొట్టంవుంది. వాడి తల్లి మమకారాల వెన్నముద్దలా వున్నాడు. వాడిని కాసేపు తెలుగులోనూ, కాసేపు ఇంగ్లీషులోనూ, మరికాసేపు హిందీలోనూ ముద్దు చేస్తోంది ఆ అమ్మాయి.

వాడిని చూడటానికి పావని పరిగెత్తుకొచ్చింది. వదినామరదళ్ళు ఒకటే కబుర్లు. ఇద్దరు చంటిపి ల్లల్తో హడావిడి పడుతోంది అరుంధతి. ఒక్కడూ కుదురుగా వుండడు. ఒకడు చేసిన అల్లరి ఇంకొ కడు చెయ్యడు. ఏవి కనిపించినా నోట్లో పెట్టేసు కుంటాడట సత్య కొడుకు. ''ఖతర్నాక్ ఆద్మీ!'' పెద్దగా నవ్వి అంది పావని పూర్తిగా రెండడుగుల పొడ వేనా లేని ఆ చిన్నివాడిని గురించి. ఆమె కొడుకలా చెయ్యడట గానీ పైనున్న వస్తువులన్నీ లాగిపారేస్తా డట.

పావని కొడుకు పదిదాకా మాటలు నేర్చేసు కున్నాడు. అత్తా, తాతా అని చులాగ్గా అనేస్తు న్నాడు. సత్యకొడుకు నోరే తెరవటం లేదు. ఏవేనా చెప్తే బ్లాంక్‌గా చూస్తున్నాడు. అత్తగారి దగ్గర ఏడ్చేసింది సత్య.

''వాడితో మూడు భాషల్లో మాట్లాడేస్తు న్నావు. కుక్కపిల్లని చూపించి ఒకసారి కుక్కనీ ఇంకోసారి కుత్తా అనీ మరోమాటు డాగ్ అనీ అంటే వాడు గుర్తించలేకపోతున్నాడు. ఒక్క భాష...అదీ మాతృభాషైతే మంచిది. అందరికీ వస్తుంది. అందులో పదాలని పరిచయం చేసి, ఆ తర్వాతే పర్యాయపదాలు, పరాయి భాషా పదాలు పరిచయం చెయ్యాలి. నీకెందుకు, నువ్వు మళ్ళీ వచ్చేసరికి వాడికి ఎన్ని మాటలు నేర్పిస్తానో!'' అంది అరుంధతి.


''అంతేనంటారా?'' అంటూ సర్దుకుంది ఆ అమ్మాయి. ఆదివారం రాత్రి కొడుకుని వదిలిపెట్టి తిరిగి వెళ్ళిపోయింది.

★ ★ ★

అరుంధతిలో ప్రస్ఫుటమైన మార్పు కనిపి స్తోంది మూర్తికి. ఇదివరకటి వుదాశీనత తగ్గింది.

## 'ఉదయ' కిరణాలు!

**చూస్తుంటే 2007 సంవత్సరం ఉదయ్ కిరణ్‌కి మేలు చేసేదిగా కనిపిస్తోంది. స్టార్ రేస్ కొంతకా లంగా వెనకబడిన ఉదయ్ కిరణ్ 'అబద్ధం'తో తాజాగా ప్రేక్షకుల ముందుకొచ్చాడు. దీని తర్వాత అతడిప్పుడు 'వియ్యాల వారి కయ్యాలు' అనే సినిమా చేస్తున్నాడు. ఇది కాకుండా 'లక్ష్మీ పుత్రుడు' అనే సినిమాలో కూడా నటించబోతు న్నాడనేది లేటెస్టు న్యూస్. ఈ రెండు సినిమాలు కాకుండా మరికొన్ని కూడా ఆఫర్‌లో వున్నట్టు వినికిడి. సో, ఉదయ్ కిరణ్‌కి మంచి రోజులొస్తు న్నాయని భావిద్దాం.**



మనవడికోసం చకచక పనులు చేసుకుం టోంది. వాడితో వూసులాడుతూ కూర్చుంటోంది. మూర్తి గుండె ముళ్లు విడుతున్నాయి. ఏదో వుత్సాహం, సంతోషం తనలో కూడా నిండుతు న్నట్టు గుర్తించాడు. మనిషి మనసు చలన శీలమైనది. నిరంతరం మార్పు కోరు తుంది. పాత అనుభూతులే తప్ప కొత్త అనుభవాలుండవు. అందుకే కొత్తతరాన్ని కలుపుకుంటూ కదలాలి. పాతతరం ఎక్కడో ఒక దగ్గర ఆగిపోతుంది. అది అనివార్యం. ఆ ఆగిపోవటం కూడా చల నశీలమైనదే. ఎందుకంటే అలా ఆగిపోవ టానికి ఇంకోతరం ముందుకి నడు స్తుంది.

○